క్లుప్తంగా

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



చిట్యాల: స్వపరిపాలనే ధ్యేయంగా పని చేస్తున్న ప్రధాని మోదీ చిత్రపటానికి శుక్రవారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్‌గౌడ్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు జీఎస్టీ హేతుబద్ధకరణతో ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. కార్యక్రమంలో బీజెపి నాయకులు చెక్క నర్సయ్య, గజనాల రవీందర్, అశోక్, రాజు, ప్రభాకర్, వంశీసేనారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల విక్రయాల నిలిపివేత

కాటారం: మండల కేంద్రంలోని క్రాంతికుమార్ ట్రేడర్స్‌లో మూడు రోజుల పాటు ఎరువుల అమ్మకాలు నిలిపివేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి పూర్ణిమ సదరు దుకాణాదారుడికి నోటీసులు జారీ చేశారు. ఎరువుల పంపిణీలో రికార్డుల నిర్వహణ సరిగా లేకపోవడంతో అమ్మకాలు నిలిపివేస్తున్నట్లు ఏఓ పేర్కొన్నారు. 1145 ఎరువుల బస్తాలను అమ్మకుండా హోల్డ్‌లో పెట్టారు.

అంతర్గత రోడ్లు నిర్మించాలి



ములుగు రూరల్ : అంతర్గత రోడ్లు నిర్మించాలని సీపీఎం మల్లంపల్లి మండల కమిటీ సభ్యుడు జన్ను దేవేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం పందికుంట నుంచి రాంచంద్రాపూర్ వెళ్లే దారిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలకు వెళ్లే దారులు పూర్తిగా గుంతలమయంగా మారి ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మల్లంపల్లి బ్రిడ్జి కూలిపోవడంతో వాహనాలను మళ్లించడంతో రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయని అన్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని అన్నారు. లేనిపక్షంలో గ్రామస్తులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని దేవేందర్ హెచ్చరించారు.

పాదయాత్రను విజయవంతం చేయండి

వెంకటాపురం(కె) : మండల సమస్యలపై ఈ నెల 6 నుంచి సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రను విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గ్యానం వాసు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడు తూ ఎదిర నుంచి బర్లగూడెం గ్రామం వరకు రోడ్డు గుంతలమయంగా మారి ప్రమాద భరితంగా తయారైందని అన్నారు. రోడ్డుకు మరమ్మతు పనులు చేపటాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కుమ్మరి శ్రీను, కట్ల నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

ఇంటివద్ద పింఛన్ అందించాలి

ములుగు రూరల్ : వృద్ధులకు, నడవలేని దివ్యాంగులకు పెన్షన్ ఇంటి వద్ద అందజేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు, వృద్ధులు పింఛన్ కోసం ఆటో కిరాయిలు తీసుకొని కుటుంబ సభ్యులు పనిమానుకొని రావల్సి వస్తుందని అన్నారు. అధికారులు నడవలేని వారికి ఇంటి వద్ద పింఛన్ అందజేయాలని కోరారు.

ఎమ్మెల్యే ఫండ్ నుంచి విద్యుత్ లైన్‌కు నిధులు



వాజేడు : మండల పరిధిలోని పెనుగోలు కాలనీలో లైన్ పొడిగింపు కోసం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తన ఫండ్ నుంచి రూ.4 లక్షల నిధులను మంజూరు చేసినట్లు కాంగ్రెస్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రాంత్, ఏఈ అర్షద్ అహ్మద్ తెలిపారు. గ్రామంలో విద్యుత్ లైన్ పెంచడానికి 25 విద్యుత్ స్తంభాలు అవసరం కాగా ఆ పనులను శుక్రవారం నుంచి విద్యుత్‌శాఖ అధికారులు ప్రారంభించారు. రెండు రోజుల్లో ఈ పనులను పూర్తి చేసి విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తామని ఏఈ వెల్లడించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు విశ్వనాథ ప్రసాదరాజు, సొసైటీ ఉపాధ్యక్షుడు జగన్నాథరాజు, ఆదినారాయణ, సంజీవ, నానబాబు, రామకృష్ణ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ అవస్థలు

కార్డు కోసం పక్క మండలాలకు వెళ్లాల్సిన దుస్థితి

- ఇబ్బంది పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



ఆధార్‌కేంద్రం ఏర్పాటు చేయాల్సిన తహసీల్దార్ కార్యాలయం

టేకుమట్ల : వ్యాపారపరంగా టేకుమట్ల ఎంతో అభివృద్ధిలో ముందుకు వెళ్తుంది. 2014లో చిట్యాల మండలం నుంచి నూతన మండలంగా ఆవిర్భవించింది. నూతన మండలంలో 25 జీపలు ఉండగా అన్ని గ్రామాలకు కేంద్ర బిందువుగా టేకుమట్ల మారింది. 2016 నుంచి కేంద్ర ప్రభుత్వం ఆధార్ కార్డును ప్రతీ ఒక్కరికి అందించేందుకు ఆధార్ సెంటర్లను ప్రతీ మండలానికి మంజూరు చేసింది. మండల ఏర్పడి 11 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంలో అధికారులు, పాలకులు విఫలమయ్యారని మండల ప్రజలు దుయ్యబడుతున్నారు. నూతనం కార్డు, పుట్టిన తేది మార్పు, ఫోన్ నంబర్ లింక్, అడ్రస్ మార్పు, వేలి ముద్రల నమోదు, తదితర సేవలను ఆధార్ కేంద్రాల్లో మాత్రమే అందుకుంటారు. అందుకు మండల ప్రజలు మొగుళ్లపల్లి, చిట్యాల ఆధార్ కేంద్రాలను చేరుకుంటూ సేవలను వినియోగించుకుంటున్నారు.

ప్రతిపాదనలు ఏమయ్యాయి ?

రెండేళ్ల క్రితమే టేకుమట్లలో ఆధార్ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు అధికారులు సిద్ధం చేశారు. కానీ ఇప్పటి వరకు ముందుకు సాగకపోవడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇతర మండలాలకు వెళ్లినప్పుడు సిగ్నల్ సమస్య, సర్వర్ బిజీ, కొన్ని సందర్భాల్లో పూర్తిగానే పనిచేయకపోవడంతో చిట్యాల, మొగుళ్లపల్లి మండలాలకు సుమారు 20–30 కిలో మీటర్ల దూరం నుంచి చిన్న పిల్లలు, వృద్ధులతో వచ్చిన వారు వెనక్కి తిరిగి వెళ్లిన సందర్భాలు ఉన్నాయి.

జరిమానాలకు జంకుతున్న నిర్వాహకులు

ఆధార్ కేంద్రంలో ఏదేని చిన్న పొరపాటు జరిగినప్పుడు లక్షల్లో జరిమానాలను అధికారులు విధించడం మూలంగా ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు నిర్వాహకులు జంకుతున్నారు. ఆధార్ కేంద్రాన్ని సీజ్ చేయడంతో పాటు, కేసులు నమోదు చేయడంతో కేంద్రాలను నిర్వహించేందుకు ముందుకు రావడం లేదనే వాదన వినిపిస్తుంది. మండల కేంద్రంలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే మండలంలోని చివరి గ్రామాలైన వెంకట్రావుపల్లి, బూర్నపల్లి, ఎంపేడు, వెల్లంపల్లి, మందలోరిపల్లి, దుబ్యాల, కుందనపల్లి, బండపల్లి గ్రామాలతో పాటు, చిట్యాల, మొగుళ్లపల్లి చివరి గ్రామాల ప్రజలకు ఆధార్ సేవలు అందుబాటులోకి వస్తాయి.

అప్‌డేట్ కోసం మూడుసార్లు వెళ్లా..



నా భార్య ఆధార్ కార్డు అప్‌డేట్ కోసం మొగుళ్లపల్లికి మూడుసార్లు వెళ్లాను. సిగ్నల్ సమస్య, సాఫ్ట్‌వేర్ పని చేయకపోవడం వంటి సమస్యల వల్ల రెండు సార్లు తిరిగి వచ్చాను. మూడోసారి అప్‌డేట్ అయింది. అధికారులు, పాలకులు స్పందించి మండల కేంద్రంలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి.

\- ఎండీ రహీం, టేకుమట్ల

పిల్లలను చిట్యాలకు తీసుకెళ్లా..



మా ఇద్దరి పిల్లల ఆధార్ కార్డు కోసం చిట్యాలకు వెళ్లాను. పాప ఆధార్ కార్డు కోసం ఒక రోజు ఆధార్ సెంటర్‌లో సిగ్నల్ లేకపోవడంతో మరో రెండు రోజుల తర్వాత వెళ్లి కార్డు తీయించాను. ఇద్దరి కోసం నాలుగు సార్లు వెళ్లాను. పిల్లలు, వృద్ధుల కోసం ఆధార్ కేంద్రాలకు వెళ్లాలంటే ఇబ్బంది పడాల్సి వస్తుంది.

\- ఊటిపెల్లి సమ్మయ్య, రామకిష్టాపూర్(వి)

మెరిట్ స్కాలర్‌షిప్‌ల పంపిణీ



స్కాలర్‌షిప్‌లను అందజేస్తున్న నిర్వాహకులు

మల్హర్ : నిత్య సేవా సంఘ సమితి హైదరాబాద్ నిర్వాహకులు మండలంలోని తాడిచర్ల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం మెరిట్ స్కాలర్‌షిప్‌లను అందజేశారు. సంఘం నిర్వాహకులు బాలసంకుల ఉదయ్ భాస్కర్‌రావు (పాఠశాల పూర్వ విద్యార్థి), సుచరిత సహకారంతో రూ.15వేలు, సాగర్‌రావు సహకారంతో రూ.5వేలను ప్రతి సంవత్సరం విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు ఇస్తున్నారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం శ్రావణి, శ్రీయ (7వ తరగతి), కీర్తన, అంజలి (8వ తరగతి), సిరి, చందన, శైలాని, సిరి, వర్షిణి, లావణ్య, ఆశ్రిత (9వ తరగతి), ప్రణవి, లాస్య, అశ్విత, శివమణి (10వ తరగతి) ఉత్తమ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు బహుమతిగా అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ మల్హల్‌రావు, సాగర్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రిసార్ట్స్ యాజమాన్యంపై చర్య తీసుకోవాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజేందర్



మాట్లాడుతున్న రాజేందర్

ఎస్‌ఎస్‌తాడ్వాయి : హరిత హోటల్‌లో పని చేసిన వర్కర్లకు జీతాలు చెల్లించకుండా ఎత్తేసిన ఫెరియాడో రిసార్ట్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం వర్కర్లతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ పరిధిలో తాడ్వాయి, మేడారం, వాజేడు, ములుగులోని హరితహోటళ్లను ఫెరియాడో రిసార్ట్స్ యాజమాన్యం లీజుకు తీసుకుని ఈనెల 4న రాత్రికి రాత్రే వర్కర్లకు మూడు నెలల వేతనాలు చెల్లించకుండా ఎత్తేసి సామాన్లు సర్దుకొని వెళ్లిపోయిన ఎండీ సిద్ధార్థ పై తగు చర్యలు తీసుకుని వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వర్కర్లు అరవింద్, అనిల్, ప్రేమ్, రమేష్, భానుప్రకాష్, విజయేందర్‌రెడ్డి, సమ్మయ్య, రాజు, ముకుందం, సమ్మయ్య, పవన్, మౌనిక, స్వాతి , ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

గండ్ర పరామర్శ



మాట్లాడుతున్న రాజేందర్

మొగుళ్లపల్లి : మండలంలోని పెద్దకోమటిపల్లి గ్రామానికి చెందిన గడ్డం నారాయణ, ముత్యాల కోటేశ్వర్ కోతుల దాడిలో గాయపడ్డ వారిని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఆకినపల్లికి చెందిన గండు లింగయ్య, ఇస్సిపేటకు పిన్నింటి లచ్చువమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట మండల బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

నూతన టెక్నాలజీపై అవగాహన ఉండాలి



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఫొటోగ్రాఫర్లు

కాళేశ్వరం: ప్రతీఒక్క ఫొటోగ్రాఫర్ హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమానికి హాజరై నూతన టెక్నాలజీ గురించి అవగాహన పొందాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బండ రఘోత్తంరెడ్డి, కోరారు. మహాదేవపూర్‌లో శ్రీకాళేశ్వరముక్తీశ్వర ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ ఫొటో ఎక్స్‌పో పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన జిల్లా మాట్లాడుతూ ఈనెల 19, 20, 21 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమానికి ప్రతి ఒక్క ఫొటోగ్రాఫర్ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కనుకుల శివ, కోశాధికారి ఎల్దండి రాకేష్, ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ చిప్ప జయంత్, టేకుమట్ల, కాటారం, మహదేవ్‌పూర్ మండల అధ్యక్షులు సదానందం, సందీప్, మేకల రాజేష్, ప్రధాన కార్యదర్శులు పెండ్యాల నరసింహస్వామి, దేవేందర్, గౌరవ అధ్యక్షులు లింగయ్య గౌడ్, మాజీ అధ్యక్షులు కుమార్, సుధాకర్, రాజు, ప్రవీణ్, రాజశేఖర్, రవి, డీజే రాజు, మహేష్ పాల్గొన్నారు.

రైతులను తప్పుదోవ పట్టిస్తున్న నాయకులు



మాట్లాడుతున్న ఇర్ప సునీల్

ఎస్‌ఎస్‌తాడ్వాయి : పంట నష్టం పేరుతో రైతులకు బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు కుమ్మక్కై తప్పుదోవ పట్టిస్తున్నారని తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల లబ్ధికోసం పంట నష్టపరిహారం పేరుతో రైతులకు మాయమాటలు చెప్పి మోసం చేస్తున్నారన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అదే పార్టీకి చెందిన మండల అధ్యక్షుడికి సంబంధించిన 5 ఎకరాల విలువైన భూమిని లాక్కొని కనీసం వారి కుటుంబంలో ఒక్కరికి కూడా ఉద్యోగం ఇవ్వలేదన్నారు. బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో మేడారం చుట్టుపక్కల ప్రాంతాల రైతుల పంట నష్టపరిహారం చెల్లించాలని నాయకులకు ఎందుకు గుర్తుకు రాలేదన్నారు. స్థానిక ఎన్నికల్లో ఓట్ల కోసం నాయకులు కుట్రలు చేస్తున్నా విషయాన్ని రైతులు గమనించాలన్నారు. పంట నష్ట పరిహార విషయాన్ని మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్తామన్నారు. సమావేశంలో నాయకులు రానా రమేష్, చర్పా నేతాజీ, బొప్ప వినోద్, తోలెం కృష్ణ పాల్గొన్నారు.

సకాలంలో యూరియా అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్‌రెడ్డి

ములుగు రూరల్ : రైతులకు సకాలంలో యూరియా అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తుమ్మల వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో సీపీఎం మండల కమిటీ సమావేశం కొర్ర రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో యూరియా దొరకక రైతులు నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. రైతులకు యూరియా అందించడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. యూరియా అందించని పక్షంలో రైతులు సాగు చేసిన పంటలు నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. యూరియా సమస్యపై సెప్టెంబర్ 11న జిల్లాకేంద్రంలో ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రత్నం ప్రవీణ్, గుండబోయిన రవిగౌడ్, కొండల్‌రావు, రవిందర్, దేవేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పెంపులో ప్రభుత్వం జాప్యం



మాట్లాడుతున్న పుల్లూరి కరుణాకర్

ఎస్‌ఎస్‌తాడ్వాయి: వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగుల పింఛన్ల పెంపుదల విషయంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందని ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి కరుణాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షురాలు గట్టు విజయలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పెన్షనర్ల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల సమయంలో పెన్షన్లు పెంచుతామని ఇచ్చిన హామీ నేటికి అమలు చేయాలేదన్నారు. ఈనెల 8న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న కలెక్టరేట్ ముట్టడికి పెన్షనర్లు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి ప్రసాద్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ విజయ్, దుర్గరావు తదితరులు పాల్గొన్నారు.

కాచి చల్లార్చిన నీటినే తాగాలి



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి భాస్కర్

వెంకటాపురం(కె) : కాచి చలార్చిన నీటినే తాగాలని వైద్యాధికారి భాస్కర్ అన్నారు. శుక్రవారం మండలంలోని రామచంద్రాపురం, ఆలుబాక గ్రామాల్లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను నిర్వహించారు.గ్రామంలోని ఇంటింటికి వెళ్లి వైద్య సిబ్బంది ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. అనంతరం గ్రా మస్తులకు సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవ్సాలిన జాగ్రత్తలపై వివరించారు. హెచ్‌ఈఓ కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, పాల్గొన్నారు.

ఉండ్రాళ్లయ్యా.. ఉంటామయ్యా..



కొయ్యూరులో వినాయకుడిని నిమజ్జనానికి తరలిస్తున్న కమిటీ సభ్యులు



వినాయకుడిని ఊరేగింపుగా తీసుకెళ్తున్న ఉత్సవ కమిటీ నిర్వాహకులు

మల్హర్ : మండల కేంద్రం తాడిచర్లతో పాటు వివిధ గ్రామాల్లో శుక్రవారం వినాయక నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విగ్రహాలను బాజా భజంత్రీలు, నృత్యాల మధ్య గ్రామాల్లో పురవీధులు గుండా ఊరేగించారు. అనంతరం సమీప చెరువులు, కుంటలు, వాగుల్లో నిమజ్జనం చేశారు.

మొగుళ్లపల్లి : శుక్రవారం వినాయక నిమజ్జనం సందర్భంగా మండలంలో పండుగ వాతావరణం నెలకొంది. గణనాథులను మహిళలు కోలాటాలతో ఊరేగింపుగా తీసుకెళ్లి మండల కేంద్రంలోని పెద్దవాగులో, అయా గ్రామాల్లోని సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు. నవరాత్రి ఉత్సవాలు చివరి రోజు కావడంతో మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్సై అశోక్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చెరువుల వద్ద పోలీసుల సిబ్బందిని ఏర్పాటు చేశారు.

టేకుమట్లలో..

టేకుమట్ల: మండల కేంద్రంతో పాటు, మండలంలోని అన్ని గ్రామాల్లో గణేశ్ నిమజ్జనం వేడుకలను కమిటీ సభ్యులు, భక్తులు ఘనంగా నిర్వహించారు. స్థాని కృష్ణకాలనీలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో కొండ్ర రాజయ్య, గడ్డం మాణిక్యం శివపార్వతుల వేషధారణ మండల కేంద్రంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

చిట్యాల: మండలంలోని చల్లగరిగ, జూకల్ నైన్‌పాక, నవాబుపేట, అందుకుతండాతో పాటు అన్ని గ్రామాల్లో గణపతి నవరాత్రులు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం శుక్రవారం గంగమ్మ చెంతకు గణపయ్యలను ఊరేగింపులతో సాగనంపారు.

కాటారం: పలు గ్రామాల్లో వినాయకులను డీజే సప్పుళ్ల మధ్య ఊరేగించి నిమజ్జనం కోసం కాళేశ్వరంలోని త్రివేణి సంఘమానికి తరలించారు. కాటారంలో వినాయకుడి డీజేకి పోలీసులు అడ్డుచెపుతున్నారని యువకులు రోడ్డుపై బైఠాయించారు. ప్రధాన కూడలి గుండా వినాయకుల తరలింపుతో రద్దీ నెలకొంది.



ధర్మవాహిని ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ



కోలాటం ఆడుతున్న మహిళలు



టేకుమట్ల : కృష్ణకాలనీలో గణపతితో శివపార్వతులు



చిట్యాల : కైలాపూర్‌లో ఊరేగింపు



చిట్యాల : చలివాగు వద్ద పోలీస్‌బందోబస్తు..



గోరికొత్తపల్లిలో..



చిట్యాల : లడ్డూ ప్రసాదాన్ని తీసుకుంటున్న భక్తుడు



మంగళహారతులతో సాగనంపుతున్న మహిళలు



నిమజ్జనానికి తీసుకెళ్తున్న అధికారులు



కొత్తపల్లిగోరిలో..



కాటారం : నిమజ్జనానికి తరలిస్తున్న విద్యార్థులు



సన్మానిస్తున్న ఉత్సవ సమితి సభ్యులు

అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ



బ్రాహ్మణపల్లిలో భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న నాయకులు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం బ్రాహ్మణపల్లిలో రూ.12 లక్షలతో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఇటీవల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిధులు మంజూరు చేసిన విషయం తెలిసిందే. శుక్రవారం నాయకులు, అధికారులు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో పీఆర్ డీఈ సాయిలు, ఏఈ సతీష్,కార్యదర్శి సమ్మయ్య, టీచర్ కవిత, కృష్ణరావు, నాయకులు గంగయ్య, శ్రీనివాస్, రవి, లక్ష్మణ్, రఘు,చంద్రశేఖర్‌రెడ్డిలు పాల్గొన్నారు.